
కట్నం లేకుండా ఖరీదైన మొగుడొస్తాడంటే, సహజంగా యువతికి ఉత్సాహకరంగానే ఉంటుంది. అయితే, అటువంటి అవకాశం దొరికీ, యెప్పుడూ తగువులాడే దాంపత్యం గుర్తుకొస్తే...?



కుంజ్‌కిషోర

బొమ్మ హేమదరి

అమ్మదగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది.

"యమునా! ఇంక మూఢాలు అయిపోయాయి. నీ పరీక్షలు కూడా పూర్తి అయిపోతున్నాయేమో? పదిహేనవ తేదీకల్లా వచ్చేయి. ఇరవైయవ తేదీన నిన్ను చూడ్డానికి అబ్బాయి వస్తున్నాడు. నీకు తెలుసుకదా - అబ్బాయి డాక్టర్ - అని? కట్నాలు, కానుకలు ఏం లేవు. ఇంక ఏ నెపంతో కూడా ఆలస్యం చేయకు వచ్చేయి" అని.

అబ్బాయి డాక్టర్, నేను ఇంజనీయర్‌ని. నవ్వొచ్చింది. ఒక క్షణం భయంకూడా కలిగింది- 'కుంజ్ కిషోర్' విషయం స్ఫురణకు వచ్చి. కుంజ్ కిషోర్ గుర్తుకురాగానే కమలపిన్ని, రాజేంద్ర బాబాయ్ తప్పకుండా గుర్తుకు వస్తారు.

పిన్ని మాఅమ్మకు తోడపుట్టిన చెల్లెలు. వాళ్ళింట్లో రెండువాటాలు ఉన్నాయ్. ఒక వాటాలో పిన్ని, బాబాయ్ ఉంటారు. ఇంకొక వాటా అద్దెకు ఇచ్చారు. పిన్నివాళ్ళ పిల్లలంతా పెద్ద పెద్దవాళ్ళు. ఆడపిల్లలందరూ అత్తవారి ఇళ్ళలో ఎక్కడెక్కడో దూరాన ఉన్నారు. మగపిల్లలు ఫారెన్ కంట్రీస్‌లో ఉన్నారు. నేనేమో ఇక్కడే హైద్రాబాద్‌లో హాస్టల్లో ఉన్నాను. అందుకు ఏచిన్న పండుగపబ్బం వచ్చినా ఒకటిరెండు రోజులకోసం నన్ను రమ్మని పిలుస్తారు. పిన్ని వాళ్ళింటికి వెళ్ళటం నాకెంతో ఇష్టం. అందుకు "నాగపంచమి"కి పిలవగనే రెండు రోజులు ముందుగానే వెళ్లాను. నేను వెళ్ళేసరికి బాబాయ్ ఇంట్లో లేరు. "ఇంకా ఆఫీస్ నుంచి రాలేదే" అంది పిన్ని. టిఫిన్ కోసం ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయలు తరిగి వేసి పకోడీలు చేస్తోంది. నన్ను వంటగది దగ్గరికే రమ్మని పిలిస్తే, పీట వాల్చుకుని కూర్చుని పిన్ని చెప్పే కబుర్లు వింటూ మధ్య మధ్య పిన్ని అందించే వేడివేడి పకోడీలు కూడా తింటున్నాను.

"సమయం అయింది. ఇంక మీ బాబాయ్ కూడా వచ్చేస్తారు" అని పిన్ని అంటూనే వుండ. ఈలోపలే బాబాయ్ కార్‌హారన్ వినిపించింది. ఇంకొంచెం సేపటికి బాబాయ్ లోపలికి వచ్చేశారు. నేను కనిపించగానే "హలో యమున్! వచ్చేశావా! గుడ్! చాలా మంచిపని చేశావ్! ఆఁ ఏమిటీ విశేషాలూ?" అని నా ప్లేట్‌లోనించి పకోడీలు తీసుకుని తినసాగారు. "మీ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ ఆఫీసరెవరో ఏదో దొంగతనం చేసి పట్టుబడ్డాడు కదా బాబాయ్! హైద్రాబాద్ అంతా ఒకటే పుకార్లు...." అన్నాను. బాబాయ్ క్షణం కనుబొమ్మలు ముడివేసి ఆలోచించి, తర్వాత గట్టిగా నవ్వుతూ "ఔనట! యమున ప్లేటలోనించి పకోడీలు దొంగతనం చేశాడట" అని మళ్ళీ—

"ఐనా చూస్తుండగా చేసేదాన్ని 'దొంగతనం' అని అనన్రా తల్లీ!" అన్నారు. "వాళ్ళను గజదొంగలు అంటారు" అంది పిన్ని నవ్వుతూ ఒక ప్లేట్ బాబాయ్‌కి కూడా అందిస్తూ. "కమల్! నువ్వూరుకో, నేను యమున్‌తో ఒకమాట చెప్పాలి. ఇప్పుడు చెప్పకపోతే మళ్ళీ చెప్పటం బహుశః కుదరకపోవచ్చు" అన్నారు సీరియస్‌గా ముఖం పెట్టి.

"ఔను చెప్పండి. లేకపోతే నిజంగానే మరిచిపోతారు" అంది నవ్వుతూ పిన్ని.

నేను అటు, ఇటు మసిలి, స్థిమితంగా కూర్చుని, ఒక పకోడీ నోట్లో వేసుకుని నములుతూ "ఊఁ. ఇక చెప్పండి బాబాయ్" అన్నాను. "మీ పిన్ని చేత్తో ఏ వంట చేసినా బ్రహ్మాండంగా వుంటుంది యమున్! ఈ పకోడీలు చూడు ఎంత అద్భుతంగా వున్నాయ్?" అన్నాడు.

"ఈ విషయమే చెబుదామనుకున్నారా?"

"విను మరీ...."

"ఊఁ...."

"మా ఆఫీసలో ఆఫీసర్ పోస్ట్‌కి ఇంటర్‌వ్యూ ఉంది."

"ఇంటర్‌వ్యూ తీసుకునే వారిలో మీ బాబాయ్ ఉన్నారటనా?" వంటగదిలోనించి పిన్ని అడిగింది.

"ఆఁ... ఆఁ... ఉన్నారట" బాబాయ్ సమాధానం ఇచ్చారు.

"అయితే అర్థంలేని ప్రశ్నలన్నీ అడిగి వుంటారు...."

"కమల్.... నువ్వూరుకో...." అని నావైపు తిరిగి "యమున్! ఈ తమాషా వినుమరి- ఒక క్యాండిడేట్ వచ్చాడు. అతను అయిదారు సంవత్సరాలు ఒక కంపెనీలో పనిచేశాడట. ఆ కంపెనీలో ఎన్నో సౌకర్యాలు ఉండేవట. ఉద్యోగస్థులకు అవసరాలకేకాక జల్సాలకుకూడా కంపెనీ డబ్బు ఇచ్చేదట."

"మరి ఆ కంపెనీ వదిలి, ఉద్యోగం కోసం మీ దగ్గరికి ఎందుకు వచ్చాడట?" నేను పిన్ని ఒక్కసారే అడిగాం.


"ఆ కంపెనీ దివాలా తీసిందట" అన్నారు. నేనూ పిన్ని నవ్వాం. బాబాయ్ అయితే చెప్పొద్దూ, బిగ్గరగా ఒకటే నవ్వు! ఈలోగా పనిమనిషి వచ్చి "మీకోసం ఎవరో వచ్చారండీ" అన్నాడు.

బాబాయ్ "ఒరేయ్! ఆ వచ్చిన మనిషి పేరేమిటి? ఎవరైనా రాగానే ముందు కనుక్కుని లోపలికి రావాలని నేను ఎన్నిసారు చెప్పానురా, సన్నాసీ!" కోపంతో అడిగారు పనిమనిషిని బాబాయ్. ఆఫీస్ నుండి యింటికి రాగానే విజిటర్స్ రావడం ఎవరికైనా విసుగ్గానే వుంటుందేమో.

ఈలోగా పిన్ని రెండు గాసులలో కాఫీ తెచ్చి నాకు, బాబాయ్‌కి యిస్తూ "వాడికి ఆ అలవాటు మారదండీ. అదీ ఒకందుకు మంచిదే. వాడు అవన్నీ తెలుసుకుని వచ్చే

ఔను నిజం!

వాతావరణం కల్పించే రక్షణ లేకపోతే భూమధ్య రేఖవద్ద భూమి వుపరితలం ఉష్ణోగ్రత 80 డిగ్రీల సెంటిగ్రేడు పగలు, మైనస్ 140 డిగ్రీల సెంటిగ్రేడు రాత్రులూ వుంటుందట.



లోగా మీరు కాఫీ తాగవచ్చు. లేకపోతే మిమ్మల్ని బయటికి వెళ్ళకండా ఆపడం నా తరమా?" అంది.

బాబాయ్ నవ్వి, కాఫీతాగి, ఆతురతగానే విజిటర్స్ గదివెపువెళూ ఆగి "పకోడీలు, కాఫీ అటు పంపించు" అన్నారు పిన్నితో.

కాస్సేపాగి పిన్ని విజిటర్స్‌కి కాఫీ, టిఫి. పంపించి, తాను తిని ఒకచుక్క కాఫీ తాగి, వక్కపలుకు నోట వేసుకుని, "అలా మేడమీదకి పదవే యమునా! రాత్రి వంటకు ఇప్పుడు తొందరేంలేదు." అంది. మేడమీద బాల్కనీలో నిలుచుని చూస్తే వచ్చిపోయే జనం కనిపిస్తూ క్షణాల్లో గంటలు గడిచిపోతూ ఉంటాయ్. అందుకు అక్కడికి వెళ్ళి బాతాఖాని వేసుకుంటాం తరుచూ. పిన్ని అమ్మ చెల్లెలే అయినా, పిన్నిని చూస్తే స్నేహంగా కూడా అనిపిస్తుంది. నాకన్నా పెద్దదని భయంగా అదోలా ఎంతమాత్రం వుండదు. బాబాయ్ కూడా అంతే. మా పిల్లలందరితో ఫ్రెండ్లీగా వుంటారు.

మేము మేడ మీదికి బాబాయ్ పక్క గదిలోకి వెళ్ళామో లేదో, అద్దెకున్న వాళ్ళింటోనుండి గొడవగా మాటలు వినిపించసాగాయ్ తర్వాత ఏడ్పులు చప్పుళ్ళు.

"ఈ సుబ్బారావు వాళ్ళతో మహా ఇబ్బందిగా వుందే" అంది పిన్ని.

"అద్దె సరిగ్గా ఇవ్వరా?"

"31వ తారీఖు రాత్రికే తెచ్చిస్తాడు."

"కరెంట్ ఎక్కువ కాలుస్తాడా?"

"అట్లాంటివేం కావు. ఆ భార్యా భర్తలిద్దరూ అస్తమానం దెబ్బలాడుకుంటారు. ఒక్కక్షణం కలిసి వుండరు- వాళ్ళ దుంప తెగ!" అంది. బాల్కనీలోకి వెళ్ళి నేను, పిన్ని రోడ్డువైపు చూస్తూ నిలుచున్నాం.

పిన్ని ఏదో అనబోయింది. ఈలోపలే నేను "ఆమె కడుపుతోవుంది కదా పిన్నీ? నువ్వు కలిసి వుండరంటావు!' అన్నాను.

"అది కాదే! సుబ్బారావు ఇంజనీర్ కదా, ఆ సుగుణ డాక్టర్ కదా?...." అని పిన్ని ఏదో చెప్పబోతోంది. క్రింది పోర్షన్‌లోనించి "ఈశ్వరా!....భగవంతుడా!...." సుగుణ కంఠంతో పిలుపులు.

"ఆ ఇంజనీరు గాడిద దాన్ని కొడుతున్నాడు. అది దేవుణ్ణి పిలుస్తోంది" పిన్ని కంఠం నిండా బాధ.

"పాపం" అన్నాను నేను.

"జాలి పడతావెందుకు అసహ్యంగా?" అని చీదరించుకుంది పిన్ని.

"హృదయం వున్న ఎవరికైనా జాలి కలుగుతుంది."

"హృదయం అలా వుంచు. బుద్ధివున్న వాడెవ్వడూ జాలిపడడు."

"అయినా ఈ అన్యాయం నశించాలి. చదువుకుని సంపాదిస్తున్న స్త్రీకి స్వతంత్రం దొరకడంలేదు. ఈ 20వ శతాబ్దంలో కూడా బానిస బతుకే బతుకుతోంది. మనిషైనా ఇంకా కీలుబొమ్మగానే మిగిలిపోతోంది" అన్నాను బాధగా.

"ఓసేవ్ యమునా! నాకు తెలుసు నువ్వీమాట అంటావని. అతనలా ప్రవర్తించడానికి ఆవిడ ఎంతవరకు కారకురాలో ఆలోచించవేం?"

పిన్ని మాటలు పూరి కాకముందే క్రిందినించి దబదబ గుద్దిన చప్పుళ్ళు. మళ్ళీ భగవంతుణ్ణి పిలవడాలు వినిపించగానే "ఇక్కడికి ఎందుకు వచ్చానా" అనిపించింది.

పిన్ని కళ్ళలో నీళ్ళు ఆడుతున్నాయ్. కాని క్రిందికి కారనీయటం లేదు.

"ఆ అమ్మాయి ఎవరి కూతురో! ఆ తల్లీ తండ్రి ఎంతో గారాబంగానే పెంచి వుంటారు. మంచి చదువు చెప్పించారు, బోలెడు కట్నం గుమ్మరించి పెళ్ళి చేసి వుంటారు. కాని కాపురం చేయడం ఎట్లాగో, భర్తతో తానెట్లా మసలుకోవాలో భర్త తన యెడల మంచిగా మసలుకొనేలా ఎలా చూసుకోవాలో చెప్పి వుండరు" అంది.

"ఎందుకు చెప్పి వుండరు?"

"చెపితే ఈ రోజు ఈ దెబ్బలు, ఏడ్పులు వుండేవి కావు."

"మగవాడికి భుజబలం ఎక్కువ కాబట్టి...."

"యమునా బుద్ధిబలం ముందు భుజబలం


మీ మనసుల్ని మురిపించే మంచి పుస్తకాలు
యం. శేషాచలం & కంపెనీ
మచిలీపట్నం - సికిందరాబాద్-3 వారి
MSCO క్రౌన్ సీరీస్ బుక్స్
-ఈ సీరీస్‌లో అక్టోబర్ 80 లో విడుదలైన పుస్తకాలు!







వెల: రూ. 12/ రూ. 9/- రూ. 6/-

※ మీ దగ్గరలో వున్న పుస్తక విక్రేతనడగండి! లేవంటే తెప్పించి పెట్టమనండి! వీలుకాదంటే మీకు కావలసిన పుస్తకాల మొత్తం ఖరీదులో 1 రూపాయి తగ్గించి M.O. చేయండి. ఆ రూపాయికి వి.పి. పెట్టి పంపుతాము!

ప్రతులకు: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-500003

## స్వయం రక్షణ

ఆటోమేటిక్ 50 రౌండ్ల పిస్టల్
(లైసెన్సు అవసరంలేదు)

నలుపు రంగు దృఢమైన లోహముతో తయారుకాబడిన రష్యన్ కెప్టన్ జోరో మోడల్ 555 50 షాట్ల ఏర్పాటు కలిగిన పిస్టల్ మిమ్ము లను ప్రమాదమునుండి కాపాడును. ఇది 50 షాట్లు వరుసగా ఒకదానివెంట ఒకటి పేల్చును.



భయంకరమైన శబ్దం మరియు కళ్ళు చెదిరే మంట ప్రసరింపజేయును. పిక్‌నిక్‌లకు, నాటకాలకు వగైరాలకు ఉపయోగపడును. ధర రు. 60/- లెదర్ కేసుతో మరియు 100 షాట్లు పోస్టేజి రు. 8/50 అదనం. స్పెషలు షాట్లు 100 రు. 5/-.

SADHANA TRADERS,
(B 25) Bara Bazar, Aligarh.

## రిస్టు వాచీ

రూ. 20/- లలోనే

కొత్త స్కీములో 15 జ్యూయల్స్ 5 సం॥ల గ్యారంటీ. ప్యాకింగ్, పోస్టేజితో రు. 20/- లలో పొందండి స్టాకు స్వల్పం. వెంటనే ఇంగ్లీషులో ఆర్డరు చేయండి.

**Oriental Company (B.H1)**
**P.o. Katri Sarai (Gaya)**

ఉచితం! ఉచితం!!

## తెల్ల వెండ్రుకలు

మా ఆయుర్వేదిక్ చికిత్స మీ తెల్ల వెండ్రుకలను నల్లబరుస్తుంది. 30 నవంబర్ 80 వరకు 1 ఫియల్ ఉచితం, తదుపరి ఒక ఫియల్ రూ. 14/- 3 ఫియల్స్ రూ. 39/- ఇంగ్లీషులో ఆర్డరు చేయండి.

**Vaidya B H. Mathur**
**(B.H 25)**
**P.o. Katri Sarai (Gaya)**


చాలా తక్కువ. చేతనైనంత బుద్ధి వాడగలగాలి ఎప్పుడూ...."

"కాని...."

"యుక్తి చాలా పెద్దశక్తి యమునా! యుక్తిగా బ్రతకటం నేర్చుకోవాలి. పెళ్ళి అయి అత్తవారి ఇంటికి వెళ్ళేముందు తల్లి తండ్రులు తమ కూతురుకు చెప్పవలసిన మొదటి విషయాలివి...."

నేను పిన్నిమాటలు పెద్దగా పట్టించుకోకండా "వీళ్ళు ప్రేమించి పెళ్ళి చేసుకున్నారేమో" అన్నాను.

"ఆ తిట్లు, పోట్లాటలు, కొట్టుకోవటాలు చూచి మొదట్లో నేనూ అలాగే అనుకున్నాను. కాని కాదట. అరేంజ్‌డ్ మారేజేనట." మేము బాల్కనీలోనే నిలుచున్నాం. సుబ్బారావు తన వాటాలోంచి బయటికివచ్చి నిలుచుని, లోపలివైపుముఖం పెట్టి "ఏడుస్తూ కూర్చోబోక. నేను వచ్చేసరికి మామూలుగా వుండాలి జాగ్రత్త! లేకపోతే చంపేస్తాను. నీ తాతే రానియ్, తండ్రే రానియ్. అడ్డగాడిదని కని నా మెడకు అంటగట్టారు. వాళ్ళు నా ఇంటికి వస్తే వాళ్ళ సంగతేంటో కూడా చూస్తాను. డాక్టరట డాక్టర్!.... నా బొంద డాక్టర్!" అని ఇంకా ఏవేవో ఇలాంటి మాటలే అంటూ గేటు తీసుకుని బయటికి వెళ్ళిపోయాడు. నేనుఅతనివైపే చూస్తున్నాను. మనిషి ఒడ్డూ పొడుగూ మంచి ఆకారంతో ఆధునికంగా డ్రెస్ చేసుకున్నాడు. ఆ ముఖంలో నవనాగరికత! ఇంట్లనేమో పరిస్థితి మరి ఇలా ఉంది అతనటు వెళ్ళిపోగానే పిన్ని "పద. క్రిందికి వెళదాం" అంది.

క్రిందికి వచ్చేసరికి అతిథుల గదిలోనుంచి ఎవరివో మాటలు, బాబాయ్ గట్టిగా నవ్వటం వినిపించి "మీ బాబాయ్ ఇప్పుడప్పుడే వచ్చేలా లేరు. సుగుణ దగ్గరికి వెళదాం రా" అంది పిన్ని.

మేము వెళ్ళేసరికి సుగుణ తల దువ్వుకుని జడ అల్లుకుంది. ముఖానికి బాగా స్నో పులుముకుని దట్టంగా పౌడర్ అద్దుకుంటోంది. పిన్ని కనిపించగానే "నమస్కారం పిన్నిగారూ రండి". అని ఆహ్వానించి కుర్చీలు తెచ్చి వేసింది. పిన్ని కూర్చోలేదు. నేను కూర్చుని సుగుణవైపు చూశాను. ఆమె చెంపలమీద చర్మం కమిలిపోయిన గుర్తులు స్పష్టంగా వున్నాయి. పెదవులు చిట్లిపోయి రక్తం కొంచెం కొంచెం ఇంకా చిమ్ముతున్నాయి. కమిలిన పెదవులమీద లిప్‌స్టిక్. చెంపల మీద చిప్‌స్టిక్ పెట్టుకుంది మా ముందే. బాగా ఏడవటంవల కళ్ళు వాచిపోయి ఉన్నాయ్. ఆ కళ్ళ రెప్పలకే మస్కాలా ఐషాడో పెట్టుకుంది. ఫారెన్ నైలెక్స్‌చీర బొడ్డు క్రిందకి కట్టుకుంది. మ్యాచింగ్ స్లీవ్‌లెస్ బ్లౌజ్ వేసుకుంది. మనిషి కూడా చూడ్డానికి బావుంది.

పిన్ని వాళ్ళింటోకి వీళ్ళిద్దరూ క్రొత్తగా వచ్చారు. నాకు పెద్దగా పరిచయం లేదు. ఒకటి రెండు సార్లు 'హల్లో' అంటే 'హల్లో' అనుకున్నాం, అంతే.

"సుగుణా! ఏమిటమ్మా ఇదంతా?" పిన్ని ఆమెని పల్కరించింది. జడలో పువ్వులు తురుముకోబోతున్నదల్లా ఆగి వలవలా ఏడవసాగింది.

"అసలేం జరిగిందీ?" పిన్ని మళ్ళీ అడిగింది.

"ఏం చెప్పమన్నారూ. నేను గాంధీ హాస్పిటల్లో పని చేస్తానుగదా? అక్కడికి మా తమ్ముడు వచ్చాడు. నాకోసంకాదు తన స్నేహితుడికోసం వస్తే నేను కనిపించాను. "అక్కా!" అని యెంతో పొంగిపోతూ పిలిచాడు. వాడు కనిపించగానే నా ప్రాణం ఆగలేదు- మాట్లాడాను. కర్మ కొద్దీ అదే సమయానికి మా వారు వచ్చారు అక్కడికి. ఈయనేమో ఇంతకుముందే చెప్పారు- మా పుట్టింటివారు పలకరించినా మాటాడవద్దని, కనిపించినా చూడవద్దు అని-ఆయనట్లా చెప్పాక కూడా మాట్లాడానని, ఇదో ఇలా కొట్టారు" అని మళ్ళీ వలవలా ఏడవసాగింది.

"సుబ్బారావు ఈ నియమం ఎందుకు పెట్టాడు?"

"మా నాన్న ఇస్తానన్న కట్నం ఇవ్వనందుకు. జరిపిస్తానని ముందుగా ఒప్పుకున్న లాంఛనాలు జరపనందుకు. అక్కడి వాళ్ళకేమైనా నేను ఆ ఇంటి గడప తొక్కకూడదు. ఇక్కడ నాకేమైనాసరే వాళ్ళు మా ఇంటికి రాకూడదు- మరీ ఇంత దారుణం ఎక్కడైనా ఉందా పిన్నిగారూ?"

"మీ నాన్న ఒప్పుకున్నది ఎందుకు జరిపించలేదు?"

"మా నాన్న అంత డబ్బు ఇవ్వలేరు."

"ఇవ్వలేనప్పుడు ఎందుకు ఒప్పుకున్నారు?"

"ఒప్పుకోకపోతే పెళ్ళి జరిగేదికాదు.... కట్నాలు ఇవ్వందే పెళ్ళిచేసుకోవడం లేదు ఎవరూ...."

"ఎవరూలేరు అనక సుగుణా- నువ్వు డాక్టర్‌వి కాబటి ఇంజనీరో, డాక్టరో కావాలని కోరుకుని ఉంటారు."

"ఔను. అలా కోరుకోవటం సబబు కాదా?"

"కోరుకోవటం సబబే. కాని కట్నం

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
— శస్త్రచికిత్స
అవసరములేదు!

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

ఇవ్వండి! శ్రీమతికి ప్రేమపూర్వక కానుక!
RALLI-MIX Deluxe



ఇండియాలో కెల్లా అత్యంత శక్తివంత మైన మోటారు గల రాలీ మిక్స

డీలర్లు:
సోనో విజన్,
ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

SUVANRA


ఇస్తానని ఒప్పుకొని ఇవ్వకపోవటం సరి అయిన విషయం కాదు. అసలు కట్నం ఇవ్వటం నేరం. ఇస్తానని ఇవ్వకపోవటం మోసం. కట్నం కోరని వ్యక్తినే పెళ్ళి చేసుకోవలసింది. కట్నం తీసుకోనివాళ్ళు లేరని మాత్రం అనకు."

పిన్ని మాటలు పూర్తి కాకముందే సుగుణ - "ఏమైనా ఇలా కొట్టడం మనుషులు చేయవలసిన పనేనా, మీరే చెప్పండి? నన్ను మావాళ్ళు చాలా గారాబంగా పెంచారండీ."

"గారాబం ఒకటే కాదమ్మా. కొంచెం గడుసుతనంకూడా నేర్పవలసింది- కనీసం ఈ దెబ్బలైనా వుండవికావు "

"చేతికి ఏది అందితే దానితోనే కొడతారండీ....ఏం చెయ్యనండి నేను?"

"ఏం చేస్తావ్ ? నువ్వూ కొట్టు. అతను పదివేస్తే నువ్వు ఒకటి రెండైనా వేయగలగాలి.

"అయ్యయ్యో! ఆయనను చూసేనే నా కాళ్ళు చేతులు గజగజలాడతాయ్."

"అలా వణికిపోతే నీ మొగుడేకాదు పక్కింటమ్మాయి మొగుడికి కూడా కొట్ట బుద్ధేస్తుంది..."

"ఏమోనండీ, మీ మాటలు నాకు బుర్రకి ఎక్కటంలేదు పిన్నిగారూ! మీరు నమ్మరు కాని మావాళ్ళు నన్ను కాలు క్రింద పెడితే కందిపోతుందేమో అన్నటు పెంచారండీ.." సుగుణ ఎంత సేపూ తన వాళ్ళు తనని ఎంత గారాబంగా పెంచారో చెబుతోందే గాని సమస్యను అర్థం చేసుకోవడంలేదు.

"అదేనమ్మా! ఈ తప్పంతా నిన్ను పెంచినవాళ్ళదే సుగుణా! యుక్తిగా, నేర్పరితనంగా బ్రతకగలగాలమ్మా!

> **ఔను నిజం !**
>
> అగాథా క్రిస్టీ నాటకం 'ఎలుకల బోను' (మౌస్ ట్రాప్)లో 1952 నుంచి 1973లో తను మరణించే దాకా బట్టలకు ఇస్త్రీ చేసే పనిమనిషిగా నటించిన మైసీ విల్మర్ బ్రేన్ అనే ఆవిడ 36 మైళ్ళ పొడవుకు సరిపడేలా షర్టులను ఇస్త్రీ చేసి వుంటుందట.


వీళ్ళని, వాళ్ళని నిందిస్తే కాదు....ఈ విషయాలు నీకు చిన్నతనంలో నేర్పితే ఈ రోజు నీకీ అవసరం ఉండేది కాదు. అయినా సుబ్బారావు వద్దన్నాక నువ్వు మీ తమ్ముడితో ఎందుకు మాటాడావు?"

పిన్ని మాటలు పూరికాకముందే "అదేమిటి పిన్నీ?" అన్నాను ఆశ్చర్యంగా. క్షణం ఆగి పిన్ని అంది- "భర్త నించి భార్య కొన్ని ఆశించినట్లుగానే భర్తకూడా భార్యనించి కొన్ని ఆశిస్తాడు. భార్యాభర్తలిదరూ వొకటైపోవాలి. అప్పుడు వాళ్ళకు కూడా తృప్తికదా? నువ్విలా దెబ్బలుతింటూ వాళ్ళ దగ్గరికి వెళ్ళటం, వాళ్ళతో మాట్లాడ్డం వాళ్ళకు మాత్రం సంతోషమా?" సుగుణని అడిగింది పిన్ని.

"నా తమ్ముడితో నేను మాట్లాడినంత మాత్రాన వాడికి, నాకు పోదు సంబంధం అంటగట్టి మాటాడిన మనిషితో నేను యేకమైపోగలనా?"

"నీకు యెదురోక్కవటంరాదు... ఏకమైపోవటంరాదు... మరి నీకు వచ్చిందేమిటి సుగుణా?"

"భరించటం...." జల జల కారే కన్నీ



టీని తుడుచుకుంటూ అదోలా నవ్వుతూ అంది సుగుణ

పిన్ని నిలుచునే ఇంకా ఏదో మాట్లాడబోతుంటే- నేనే— "కూర్చో పిన్నీ" అన్నాను.

"ఉండవే" అని నావైపు చేయి విదిలించి, "భరించటం ఒక్కటే మార్గం అనుకుంటున్నావు నువ్వు. నాకు తెలిసినంతలో ఇంకో మార్గం కూడా వుంది విను. నీ భర్త వల్ల బాధ నీకు ఎక్కువ కలుగుతూంది కాబట్టి ఆయన పట్ల నువ్వే శ్రద్ధ ఎక్కువ తీసుకోవాలి ప్రతి మనిషిలో మంచి, చెడు రెండు స్వభావాలూ కొంచెం ఎక్కువ తక్కువ మోతాదుల్లో వుంటాయ్ సుగుణా! సుబ్బారావులో చెడు కొంచెం ఎక్కువ మోతాదులో వుంది. నువ్వు డాక్టర్‌వి కదా! రోగం ఏమిటో తెలిస్తే మందివ్వటం సులభం కాదా?" అంది.

"కట్నం ఇస్తే ఆయన రోగం కుదురుతుందండీ."

"కాదు అతను చెప్పినట్టు నువ్వు విన్నా అతనికి కోపం రాదు. నీతో బాగానే వుంటాడు. కట్నం ఇస్తేనే రోగం కుదిరేటట్టు అయితే, నిన్ను తన ఇంటికే తీసుకువచ్చేవాడు కాదు మీవాళ్ళ ఇంట్లోనే ఉంచేవాడు. మీ వాళ్ళు మోసం చేసినందుకు వాళ్ళమీద కోపం వుంది. అయినా అనాలోచితంగా మగమనిషి మీద ద్వేషం పెంచుకోకూడదమ్మా. వాళ్ళు ఎక్కడి నుంచి వచ్చారు? మనలాంటి ఆడవాళ్ళ కంటేనే పుట్టినవాళ్ళు కదా? అయినదానికి కానిదానికి మగవాళ్ళని నిందించకూడదు. మన చేతగానితనం ఏమిటో కూడా గ్రహించుకోగలగాలి. అన్నట్టు సుగుణా! ఏదో ఇంత ఇల్లు పెద్దగా ఉంది కదా అని, కంపెనీ కూడా వుంటుందన్న ఉద్దేశంతో ఈ వాటా అద్దెకు యిచ్చాం. మీరు అస్తమానం అలా దెబ్బలాడితే మా మనస్సుకు బాధగానే ఉంటుంది. పైగా నాకిలాంటివి ఇష్టంగా వుండవు. సుబ్బా




అన్ని ముఖ్య కేంద్రములలో డీలర్లు కలరు.

SAVITA

తెలుగు పుస్తకాలు

| | |
|---|---|
| 150 కుటీర పరిశ్రమలు | రు. 10-00 |
| అతివినోద హాస్యకథలు | రు. 10-00 |
| కామసూత్రాలు | రు. 10-00 |
| దాంపత్య రహస్యాలు | రు. 10-00 |
| గర్భం-గర్భనిరోధం (బొమ్మలతో) | రు. 10-00 |
| ఇంగ్లీషు వైద్యం అన్ని రోగాలకి | రు. 25-0 |

4 పుస్తకములకు పోస్టేజి ఉచితం.

ఉషా బుక్ సెంటర్,

గాంధీనగరం, తాడేపల్లిగూడెం (A. P.)

ఉచితం ఉచితం ఉచితం

తెల్లమచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే తాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి. Address

Samaj Kalyan (R.L. 78)

(P. O) Katri sarai (Gaya)

అందరినీ అలరించే "జ్యోతిచిత్ర" చదివి ఆనందించండి!

డా॥ పి. వి. కె. రావ్. B. A.,

వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్ర స్ఖలనము లకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్. తెనాలి. ఫోన్ : 700. 1010.

SUVARNA


రావుని ఒకసారి వచ్చి నాకు కనిపించి వెళ్ళమని చెప్పు" అంది. సుగుణ ఏదో అనబోతూంది.... పిన్నివాళ్ళ పనిమనిషి వచ్చి పిన్నితో "అయ్యగారు మిమ్మల్ని పిలుస్తున్నారమ్మా" అన్నాడు. పిన్ని ఒక్కక్షణం ఆయినా ఆగకుండా ముందుకు నడుస్తూ "రావే. యమునా!" అంది.

నేనూ, పిన్నీ ఇంట్లోకి వెళ్ళేసరికి బాబాయ్ బెత్తపు కుర్చీలో కూర్చుని ముందున్న టేబుల్ మీదికి కాళ్ళు చాచి 'చందమామ' చదువుకుంటున్నారు. పిల్లల పత్రికలన్నా కార్టూన్లన్నా బాబాయ్ కి చాలా యిష్టం. యింట్లో వున్నంతసేపూ ఏదో ఒక నెపంతో తాను నవ్వుతూ, మా అందర్నీ కూడా నవ్విస్తూ ఉంటారు.

పిన్నిని చూడగానే "ఏంటి కమల్! ఎవర్ని వుద్ధరించి వచ్చావ్!" అని మళ్ళీ వెంటనే "ఇందాక వచ్చింది ప్రొఫెసర్ శర్మ" అని నవ్వి "వాడి జ్ఞాపకశక్తి గురించి నీకు గుర్తుందా?" అని అడిగారు ఇంకా నవ్వుతూనే.

"మళ్ళీ ఏం జరిగింది?"

"నారాయణగూడా తాజ్ లో గది తీసుకున్నాడట- ఈ సారి గది నంబర్ పన్నెండు అని బాగా గుర్తు ఉంచుకున్నాడు బయటికి వెళ్ళేముందు. చక్కగా తాళం అదీ వేసుకున్నాడట. కాని తీరా పని అయిపోయాక తన గదికి తిరిగి వచ్చేసరికి వాడి గదిలో ఆడవాళ్ళు. సీసాలు, మగవాళ్ళు పేకాట! వీడికి కాఫీ అయినా అలవాటు లేదాయె. అరికాలి మంట తలకెక్కి- పోలీసులదాకా వెళదాం అనుకునే లోగా హోటల్ మేనేజర్ వచ్చి చూస్తే ఏముంది? వీడు గది తీసుకున్నది కోఠీ తాజ్ మహల్లో!"

పిన్ని, బాబాయ్ తోపాటు గట్టిగా నేనూ నవ్వాను. తరువాత "పొండి బాబాయ్ అన్నీ అబద్ధాలు" అన్నాను.

"పెళ్ళికోసం అయినా అబద్ధాలు ఆడవని నీకు తెలుసుకదరా!" అన్నారు బాగా నవ్వటం వల కళ్ళలోకి వచ్చిన నీళ్ళను తుడుచుకుంటూ.

"పెళ్ళికి ఆడరేమో.... గొడవలు వస్తాయని-కాని నవ్వించటానికి ఆడతారు లేకపోతే ఇటాంటి మనుషులంతా మీకే తటస్థపడతారా?" అన్నాను.

"నువ్వింకా వినలేదు. ప్రొఫెసర్ శర్మతో బాటు అతని మనుమరాలు కూడా ఎప్పుడూ వస్తుంది. ఈసారి రాలేదు ఎందుకో తెలుసా? తాను తాతగారితో తిరుగుతూ వుంటే తన స్నేహితులంతా

> **ఔను నిజం !**
>
> బ్రిటన్ లో ఆర్మీ రిసెర్చి శాఖవారు ఒక డమీమ్మని (టైలర్స్ డమీమ్మ) తయారుచేశారు. దీనికి బటన్ నొక్కితే చెమటలు పోస్తాయట ఎండలో పని చేసే శ్రామికులకు ఉపశమనం కలిగించే దుస్తులను తయారుచేసేందుకె ఎటువంటి ముడి పదార్థం వాడాలో తెలుసుకునేందుకు ఈ చెమటలు పోసే డమీమ్మని సాధనంగా వాడతారు.

ఏడిపిస్తున్నారట. మీరిద్దరూ తెలుగు సినిమా హీరో, హీరోయిన్ లా వున్నారని అందుకని పాపం! ఆ అమ్మాయి ఈ సారి రాలేదట...." బాబాయ్ మాటలకు పిన్ని నవ్వింది గట్టిగా.

"నేను నవ్వటంలేదు బాబాయ్. ఈ జోక్ ఒక తెలుగు పత్రికలో మొన్ననే వచ్చింది" అన్నాను.

"ఐతే నేను పట్టుబడిపోయానా?"

"ఆఁ ఆఁ లక్షణంగా. నేను అప్పుడే చెప్పాను స్మాల్ స్కేల్ యిండస్ట్రీస్ ఆఫీసర్ దొంగతనం గురించి హైద్రాబాద్ లో ఒకటే పుకార్లు బయలుదేరుతున్నాయని."

అన్నట్టు "కుంజ్ కిషోర్" బాబాయివాళ్ళ తమ ఇంటికి పెట్టుకున్న పేరు. ఈ పేరు గుర్తుకువచ్చిన ప్రతిసారీ ఆ ఇంటి నాటాలో ఉండిపోయిన వాళ్ళగురించి, బాబాయ్ గురించీ కొన్ని విషయాలైనా గుర్తుకురాక మానవు. అమ్మ వ్రాసిన ఉత్తరంలో ఇంజనీర్ డాక్టర్ కాంబినేషన్ చూడగానే సుగుణ స్ఫురణకు వచ్చింది. ఐనా నేను అమ్మ ఉత్తరానికి సమాధానం వ్రాశాను- "15th కల్లా నేను అక్కడికి తప్పకుండా వస్తాను" అని. ●

